క్లుప్తంగా

నిత్యాన్నదానానికి విరాళం



మోపిదేవి: శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదానానికి గుడివాడకు చెందిన ఆళ్ల చెన్నకేశవరావు రూ. 50 వేలు విరాళంగా అందజేశారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులతో స్వామివార్లను దర్శించుకున్న అనంతరం ఆలయ అధికారికి విరాళాన్ని అందించారు. దాత కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో సత్కరించారు.

ఎన్‌సీసీలో 56 మంది విద్యార్థులు

గూడూరు: గూడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్‌సీసీ ఎన్‌రోల్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. 16 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ బీహెచ్‌ఎం ఎం.లోకనాథం ఆధ్వర్యంలో 8, 9వ తరగతికి చెందిన విద్యార్థులకు దేహధారుడ్య పరీక్షలు నిర్వహించారు. ఎత్తు, బరువు, ఛాతీ కొలతలు తీసుకున్న అధికారులు ఎన్‌సీసీలోకి 56 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని డి.పుష్పలత, పీడీ మత్తి అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మగారమ్మ సంబరం

వేకనూరు(అవనిగడ్డ): వేకనూరులో తుంగల అమ్మగారమ్మ నెలసంబరం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. తుంగల వారి ఆడపడచులు అమ్మవారికి హారతులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెయ్యి మందికి అన్నదానం చేశారు.

ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

గోగినేనిపాలెం(ఘంటసాల): వైఎస్సార్ జయంతి సందర్భంగా ఘంటసాల మండలం గోగినేనిపాలెం ఎంపీపీ స్కూల్లోని విద్యార్థులకు వైఎస్సార్ సీపీ నేత కుంపటి శరత్ బాబు ఆర్థిక సహకారంతో నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు సర్పంచ్ కుంపటి సుశీల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ గణపనేని వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు కుంపటి శ్రీనివాసరావు, నేతలు అబ్బూరి నాగరాజు, బెజ్జంకి నాని పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ల బహూకరణ

నాగాయితిప్ప(మోపిదేవి): నాగాయితిప్ప ప్రాథమికోన్నత పాఠశాలకు మాలంపాటి ప్రసాద్, రాజేశ్వరి దంపతులు రూ. 2.40 లక్షలు విలువైన 9 కంప్యూటర్స్ అందజేశారు. ప్రతి వార్షికోత్సవానికి పాఠశాలకు అవసరమైన వాటిని మాలంపాటి కుటుంబ సభ్యులు అందిస్తారు. అందులో భాగంగా ఇటీవల ఆ దంపతులు పాఠశాలను సందర్శించినప్పుడు గతంలో ఉన్న కంప్యూటర్స్ పనిచేయడం లేదని ఉపాధ్యాయులు వారి దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో స్పందించిన వారు తమ కుమారుడు రోహన్ జ్ఞాపకార్థం కంప్యూటర్లు అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాధవరావు వివరించారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

పట్టిసీమ నీటితో ముందుగా చెరువులు నింపుకోవాలి

ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

అవనిగడ్డ: పంటకాలువలకు విడుదల చేయనున్న పట్టిసీమ నీటితో ముందుగా చెరువులు నింపుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారులు, సర్పంచ్‌లకు సూచించారు. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సర్పంచ్‌లతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సత్యనారాయణ, కోడూరు, చల్లపల్లి, నాగాయలంక, ఘంటసాల ఏఈలు వీఎస్ఎస్ ప్రకాష్, భోగాది జగత్, కె.కిశోర్ బాబు, బ్రహ్మయ్య, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు

కోనేరుసెంటర్: కృష్ణా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో సోమవారం ఎస్వీ విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర ఆచార్యుడు ఎన్వీఎస్ నాయుడు సీఎస్ఐఆర్ నెట్‌పై అవగాహన సదస్సులో విద్యార్థులకు అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ప్రపంచంలో కోవిడ్ వచ్చిన తర్వాత రసాయన శాస్త్రంలో మరిన్ని లోతైన పరిశోధనలు అవసరమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం డీన్ ప్రొఫెసర్ ఎంవీ బసవేశ్వరరావు, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.రాజశేఖరరెడ్డి, బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమ అభివృద్ధికి కృషి

చల్లపల్లి(అవనిగడ్డ): పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పశుసంవర్ధకశాఖ డీడీ డాక్టర్ నాగభూషణబాబు చెప్పారు. చల్లపల్లి పశువైద్యశాలలో చేపట్టిన పశుగ్రాస వారోత్సవాలను సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ చల్లపల్లి డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నల్లూరి వెంకట భార్గవ, మోపిదేవి, పురిటిగడ్డ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథి వైఎస్సార్

అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లో ఘనంగా వైఎస్సార్ జయంతి

అవనిగడ్డ: ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీయింబర్స్‌మెంట్, '108' పథకాలను ప్రవేశ పెట్టిన వైఎస్ రాజశేఖర రెడ్డి సంక్షేమ పథకాల సారథిగా ప్రజల మనసుల్లో నిలిచిపోయారని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కొనియాడారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద సోమవారం వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్ విగ్రహానికి పూలమాలవేసిన సింహాద్రి కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, అభిమానులకు పంపిణీ చేశారు. అనంతరం వంతెన సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ నేడు అమలవుతున్న ఏ సంక్షేమ కార్యక్రమమైనా వైఎస్సార్ రూపొందించినవే అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఆయన పథకాలు మాత్రం మారవన్నారు. అనంతరం ఆయన స్థానిక ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీ నారాయణ, అవనిగడ్డ, పులిగడ్డ, దక్షిణ చిరువోలు లంక సర్పంచ్‌లు గొరుముచ్చు ఉమ, దాసరి విజయ్‌కుమార్, సనకా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చెరగని ముద్ర

మోపిదేవి: తెలుగు ప్రజల గుండెల్లో వైఎస్సార్ చెరగని ముద్రని అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మోపిదేవి ప్రధాన సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆయన కేక్ కట్ చేశారు. అకోసూరువారిపాలెంలో కోసూరు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో, వెంకటాపురంలో గ్రామ పార్టీ కన్వీనర్ పిండి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు గరికిపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిగం మేరీరాణి, మండల బీసీ కన్వీనర్ రాజులపాటి నాగేశ్వరావు, జిల్లా పార్టీ కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, ఎస్సీసెల్ మండల కన్వీనర్ పూర్ణ చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

కృత్తివెన్ను: మునిపెడ గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు, ఆర్టీసీ కృష్ణా జోనల్ మాజీ చైర్మన్ పిన్నెంటి మహేష్ ఆధ్వర్యాన వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్సార్ జయంతి వేడుకలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జెడ్పీటీసీ మైల రత్నకుమారి, ఏఎంసీ మాజీ చైర్మన్ కొల్లాటి గంగాధర్, పార్టీ మండల కన్వీనర్ వైదాని వెంకట్రాజు, స్కిల్ డెవలప్‌మెంట్ మాజీ డైరెక్టర్ జల్లా భూపతిరాజు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రిలో పండ్లు పంచుతున్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌బాబు



గూడూరులోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

గూడూరు: మండలంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యాన గూడూరులోని మండల పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పర్లం మహాలక్ష్మయ్య నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ఎంపిపి సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బూరగడ్డ శ్రీకుమార్‌లు నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. నేతలు గొరిపర్తి రవికుమార్, కారుమంచి కామేశ్వరరావు, గుడివాడ సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల: మండలంలోని చిట్టూర్పు పంచాయతీ శివారు నేతగాని మాలపల్లి, కొడాలి, తెలుగురావు పాలెం, శ్రీకాకుళం గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను వైఎస్సార్ సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నేతగానిమాలపల్లి, తెలుగురావుపాలెం గ్రామాల్లో వైఎస్సార్ చిత్రపటాలకు, కొడాలి, శ్రీకాకుళం గ్రామాల్లోని ప్రధాన సెంటర్లలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వేమూరి వెంకట్రావు, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, సచివాలయాల మండల అధ్యక్షులు వేమూరి ప్రవీణ్, సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ సేవాదళ్, రైతు విభాగం మండల అధ్యక్షులు దిరిశం పిచ్చేశ్వరరావు, మూల్పూరి వెంకయ్య, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్ర బాబు తదితరులు నివాళులర్పించారు. ఘంటసాల మండలం పెద్దగూడెంలో వైఎస్సార్ సీపీ సేవాదళ్ మండల అధ్యక్షుడు దిరిశం పిచ్చేశ్వరరావు ఆధ్వర్యాన జయంతి వేడుకలు జరిగాయి. దిరిశం మహాలక్ష్మణుడు, కొడాలి వెంకటేశ్వరరావు, కొడాలి నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

నాగాయలంక: వైఎస్సార్ సీపీ మండలశాఖ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమం మండలంలో పలుచోట్ల సోమవారం ఘనంగా నిర్వహించారు. నాగాయలంక సాయిబాబా మందిరం సెంటర్‌లో తొలుత ఆ పార్టీ నాయకులు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు భోగాది వెంకట శేషగిరిరావు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి చేపట్టిన రైతు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని ఆయన సేవలు మహోన్నతమన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహం ఎదుట స్థానిక నాయకులు కేక్ కట్ చేశారు. పార్టీ కృష్ణా జిల్లా యూత్ సెల్ కార్యదర్శి ఆకుల బాబీకుమార్ ఆర్థిక సౌజన్యంతో ఆయన నేతృత్వంలో 25మంది పంచాయతీ డైలీ లేబర్, పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, స్వీట్ ప్యాకెట్లను పార్టీ అధ్యక్షుడు భోగాది ఇతర నాయకుల చేతులమీదుగా పంపిణీ చేశారు. పార్టీ సీనియర్ నాయకుడు మద్ది వెంకట నారాయణ (చిన్నారి), మండల నాయకులు భీమా బాబూరావు, తానంకి వేణుబాబు పాల్గొన్నారు.



కోసూరువారిపాలెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రైతులు

కోడూరు: కోడూరు, చుట్టు పక్కల గ్రామాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్దఎత్తున వైఎస్ జయంతి వేడుకలు జరిపారు. స్థానిక ప్రధాన సెంటర్‌లో మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లింగారెడ్డిపాలెం, మెరకగౌడపాలెం, వడ్డెరకాలనీ, వంతెన సెంటర్, రామకృష్ణాపురం, ఊటగుండం గ్రామాల్లోని రాజశేఖరరెడ్డి విగ్రహాలకు ఆయా గ్రామ పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకటనారాయణరావు, జిల్లా ఎస్సీసెల్ కన్వీనర్ గుర్రం బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

మనసున్న మారాజు వైఎస్

కోనేరుసెంటర్: మనసున్న మారాజు రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేర్ని కిట్టు అన్నారు. వైఎస్సార్ జయంతిని సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కిట్టు.. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. రైతు పక్షపాతిగా రైతు బాంధవుడు అయ్యాడని కొనియాడారు. అటువంటి మహానేతను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్‌సలార్‌దాదా, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కంచర్లపల్లి సారథి, రాష్ట్ర గిడ్డంగులశాఖ మాజీ చైర్మన్ రమేష్‌నాయుడు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పేర్ని కిట్టు, సిలార్‌దాదా, పార్టీ నాయకులు



కృత్తివెన్ను మండలంలో..



తెలుగురావుపాలెంలో .

బంటుమిల్లి: బంటుమిల్లి, జయపురం గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ వి. చినబాబు, వైస్ ఎంపీపీ ఒ.చిన్నారిబాబు, ఎంపీటీసీలు ఎండీ కమాల్‌బాషా, ఎండీ ఆలీం, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ టి. శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పి. బాబూరావు తదితరులుపాల్గొన్నారు.

కోనేరుసెంటర్: చిట్టిపాలెంలో పార్టీ గ్రామ ఇన్‌చార్జి చండీగ అజయ్‌కుమార్, ఇతర నేతలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పెదపట్నంలో ఇంతేటి మరియన్న ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



చిట్టిపాలెంలో నివాళులర్పిస్తున్న దృశ్యం



నాగాయలంకలో పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, స్వీట్ ప్యాకెట్లు అందిస్తున్న దృశ్యం



జయపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న తిరుమాని శ్రీనివాసరావు



కోడూరు ప్రధాన సెంటర్‌లో..



శ్రీకాకుళంలో..

మహానేత వైఎస్సార్ చిరస్మరణీయుడు

పెడన: మహానేత డాక్టర్ వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా ఉన్నారని వైఎస్సార్ సీపీ పెడన సమన్వయకర్త ఉప్పాల రాము అన్నారు. పెడన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.అనంతరం ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా బయల్దేరి బందర్‌రోడ్‌లోని పెట్రోల్ బంక్, బస్టాండ్ సెంటర్, బంటుమిల్లి రోడ్డు చౌరస్తా, తోటమూల ప్రాంతాలలోని వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఉప్పాల రాము మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజారంజక పాలన అందించారని తెలిపారు. వైఎస్సార్ పరిపాలనను దేశంలోని అనేక మంది ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకున్నారన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటం

గెలుపు ఓటములు సహజమని, ఓడిపోయామని అధైర్యపడొద్దని, అధికార పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అవుతున్నాయో లేదో కొన్నాళ్లపాటు వేచి చూద్దామని రాము అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడదామని చెప్పారు.

జయంతి వేడుకల్లో పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, పిన్నింటి మహేశ్వరరావు, కూనసాని గరుడప్రసాద్, సంగా మధుసూధనరావు, వెలివెల చినబాబు, వేముల సురేష్‌రంగబాబు, మైల రత్నకుమారి, రాజులపాటి అచ్చుతరావు, కొండవీటి నాగబాబు, గరికిపాటి వెంకటరామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో కొలువైన వైఎస్సార్

మచిలీపట్నంటౌన్: పేదల గుండెల్లో వైఎస్సార్ కొలువైఉన్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. సోమవారం వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా కోర్టు సెంటరు, నాగపోతరావుసెంటరులోని వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి పేర్ని కిట్టు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మార్కెట్ మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా, కార్పొరేటర్లు మేకల సుబ్బన్న, రాసంశెట్టి వాణిశ్రీ, షేక్ ముంతాజ్, మాచవరపు రాంప్రసాద్, ఐనం తాతారావు, పర్లం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



గిలకలదిండి హైస్కూల్‌లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

-నగరంలోని గిలకలదిండి మునిసిపల్ ఉన్నత పాఠశాలలో 20వ డివిజన్ కార్పొరేటర్ తిరుమలశెట్టి వరప్రసాద్ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు పేర్ని కిట్టు, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా పుస్తకాలను అందజేశారు.

నగరంలోని 31వ డివిజన్‌శారదానగర్‌లో కార్పొరేటర్ యంద్రపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొక్కిలిగడ్డ శరత్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు మేడెంపూడి అనిల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆ పార్టీ బందరు ఇన్‌చార్జి అబ్దుల్‌మతీన్ పాల్గొన్నారు.

నమో భగవతీ.. వారాహి

నాగాయలంక: స్థానిక కృష్ణానదీ తీరంలోని శ్రీరామ పాదక్షేత్రం దేవాలయాల సముదాయంలోని శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో శ్రీవారాహి ఆషాఢ గుప్త నవరాత్రి ఉత్సవాల్లో సోమవారం మూడోరోజు అమ్మవారు శ్రీవైష్ణవీదేవి రూపంలో పూజలు అందుకున్నారు. అర్చకులు ముదునూరి శ్రీనివాసశాస్త్రి, అచ్యుత శేఖరశర్మ బ్రహ్మత్వంలో వారాహిదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మహిళలు సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్నారు. శ్రీరామక్షేత్రం కమిటీ చైర్మన్ ఆలూరి శ్రీనివాసరావు, ఉప్పల లీలాకృష్ణప్రసాద్(బుజ్జి) బోయపాటి రాము, తలశిల రఘుశేఖర్ కమిటీ పెద్దలు పర్యవేక్షించారు.

కె.కొత్తపాలెం(మోపిదేవి): కె. కొత్తపాలెంలో వారాహి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకుడు విద్యాసాగర్ శర్మ బ్రహ్మత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కె.కొత్తపాలెంలో సామూహిక కుంకుమార్చన

చిరస్మరణీయుడు రాజన్న

చిట్టూర్పు(ఘంటసాల): వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని వైఎస్సార్ సీపీ నేతలు తెలిపారు. ఘంటసాల మండలం చిట్టూర్పు శివారు జోడుగూడెంలో మహానేత వైఎస్సార్ 75 జయంతి వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వేమూరి వెంకట్రావు, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, ఎంపీటీసీ కొడాలి నాగార్జున, ఘంటసాల, కొత్తపల్లి, కొడాలి పీఏసీఎస్ చైర్‌పర్సన్లు వేమూరి రత్నశేఖర్, తాతినేని కృష్ణారావు, పరుచూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జోడుగూడెంలో నివాళులర్పిస్తున్న నేతలు

కమ్యూనిస్టులకు ఆదర్శం శ్రీహరిరావు

మచిలీపట్నంటౌన్: సీనియర్ కమ్యూనిస్ట్ మోదుమూడి శ్రీహరిరావు కమ్యూనిస్టులకే ఆదర్శంగా నిలుస్తారని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అన్నారు. శ్రీహరిరావు 25వ వర్ధంతి స్థానిక భాస్కరపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన సంతాప సభకు రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ రాష్ట్ర నాయకుడు జెల్లి విల్సన్ మాట్లాడారు.

శ్రీహరిరావు కుమారుడు రామారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు కుప్పా వెంకటరామశాస్త్రి, సీపీఐ నాయకులు దేవభక్తుని నిర్మల, సురేంద్రనాద్, బెనర్జీ, రైతు సంఘ నాయకులు వెలగపూడి ఆజాద్, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్

సంక్షిప్త వార్తలు

■ శ్రీకాకుళం పీహెచ్‌సీలో సుఖప్రసవం

శ్రీకాకుళం(ఘంటసాల): ఘంటసాల మండలం శ్రీకాకుళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొడాలి గ్రామానికి చెందిన నాగమల్లీశ్వరి పండంటి ఆడబిడ్డకు సోమవారం జన్మనిచ్చింది. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు చేయడంతో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గర్భిణులకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ఘంటసాల మండలం కొడాలి గ్రామానికి చెందిన నాగమల్లీశ్వరికి నెలలు నిండటంతో శ్రీకాకుళం పీహెచ్‌సీలో చేర్పించారు. డాక్టర్ అనిత, డాక్టర్ హనుమంతరావు ఆధ్వర్యంలో సిబ్బంది సహకారంతో నాగమల్లీశ్వరికి సుఖప్రసవం జరిగి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారని డాక్టర్ అనిత తెలిపారు. డాక్టర్లతో పాటు కాన్పు సమయంలో హెచ్‌ఈ వాణిశ్రీ, స్టాఫ్ నర్స్ అనిత, కొడాలి ఏఎన్ఎం నాగమల్లీశ్వరమ్మ, ఆశా వర్కర్లు శివలీల, అమ్మాజి సేవలందించారు. శ్రీకాకుళం పీహెచ్‌సీలో కాన్పులు చేస్తున్న డాక్టర్లను, సిబ్బందిని శ్రీకాకుళం, తెలుగురావుపాలెం సర్పంచ్‌లు ముప్పనేని రవి ప్రసాద్, రాచూరి ప్రసాద్ బాబు, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) అభినందించారు.

■ అనుమతి ఉంటేనే నిర్మాణం

పెడన: పట్టణంలో అనుమతి ఉంటేనే నిర్మాణాలు చేపట్టాలని పెడన మున్సిపల్ కమిషనర్ బి.వెంకటరామయ్య స్పష్టం చేశారు. ఆయన పట్టణంలోని పెద్ద మసీదు సమీపంలో సోమవారం అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేయడానికి పరిశీలించి పనులను నిలుపు చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనుమతులున్నది లేనిది చూడాలని టౌన్ ప్లానింగ్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. పెద్ద మసీదు వద్ద అబ్దుల్ అలాంకు సంబంధించి భవనం నిర్మాణం చేపట్టారని, అనుమతులు చూపాలని కోరితే పర్మిషన్ కోసం పెట్టుకుంటున్నామని తెలిపారన్నారు. అనుమతులు వచ్చిన తర్వాత పనులు ప్రారంభించాలని చెప్పామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే కూల్చివేస్తారని హెచ్చరించారు. నిర్మాణలకు సంబంధించి మూడు నెలలుగా ప్లానింగ్ విభాగం నుంచి ఎటువంటి రుసుము జమ కావడం లేదని, పట్టణంలో నిర్మాణాలు బాగా జరుగుతున్నా ఎటువంటి ఫీజులు రాకపోవడం, మున్సిపాలిటీ ఆదాయం పడిపోవడంపై ఆయన ప్లానింగ్ విభాగంపై మండిపడ్డారు. పరిస్థితులను చక్కదిద్దాల్సిందిగా ఆదేశించారు. ఆయనతో పాటు టీపీవో ఏసుబాబు, ఆయా వార్డులకు చెందిన ప్లానింగ్ కార్యదర్శులున్నారు.

■ సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి

అవనిగడ్డ: మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి విద్యార్థి సాంకేతిక విద్యను అందిపుచ్చుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో నిర్వహిస్తున్న చేతిరాత పత్రిక దివిసీమ దివిటీలను ఆయన ఆవిష్కరించారు. అర్థశాస్త్రంలో పీహెచ్‌డీ పొందిన అధ్యాపకురాలు అన్నపరెడ్డి వీరకుమారిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ రాజనాల అంకారావు పాల్గొన్నారు.

■ విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయభావం పెంపునకు కృషి

బంటుమిల్లి: విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయతాభావం నింపేందుకు అఖిల భారతీయ విద్యార్థిపరిషత్(ఏబీవీపీ) కృషి చేస్తోందని స్టేట్ జనరల్ సెక్రటరీ వెంకటగోపి అన్నారు. ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం కాలేజీల విద్యార్థులతో కలసి శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖ్ సుబ్రహ్మణ్యం, స్థానిక నేతలు పాల్గొన్నారు.

డెమోక్రటిక్ పీఆర్టీయూ మండల సమావేశం



కోడూరు: డెమోక్రటిక్ పీఆర్టీయూ మండలస్థాయి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక సంఘ కార్యాలయంలో మండలాధ్యక్షుడు అప్పికట్ల సాంబశివయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వాటిని పరిష్కరించేందుకు సంఘం కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షుడు జీవీఎస్ పెరమాళ్లు తెలిపారు. ఉపాధ్యాయులపై అదనపు భారాన్ని ప్రభుత్వం తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరరావు, రాఘవ శ్రీనివాసరావు, భూపతి భాస్కరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'గురుకుల' విద్యార్థులకు కొత్తబోరు

చల్లపల్లి(అవనిగడ్డ): చల్లపల్లి నారాయణరావునగర్ కాలనీలోని బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినిల తాగు నీటి అవసరాలు తీర్చేందుకు కొత్త బోరుని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని సర్పంచ్‌తో పాటు ఈవో మాధవేంద్రరావు పర్యవేక్షించారు.